## దేనిని రాగింగ్ అని భావిస్తారు?

ఈ క్రింది చర్యలలో ఒకటి లేదా అంతకంటే ఎక్కువ చర్యలు రాగింగ్ కు దారి తీస్తాయి:

a) ఏ విద్యార్థి అయినా సరే మరొక విద్యార్థిని లేదా క్రొత్తగా వచ్చిన విద్యార్థిని మాటల ద్వారా లేదా రాతల ద్వారా లేదా తను చేసే పనుల ద్వారా పేధించడము, మొరటుగా చూడడము లేదా ప్రవర్తించడము వంటివి చేయడము రాగింగ్ అని భావించబడతాయి

b) ఏ విద్యార్థి అయినా సరే లేదా విద్యార్థులు కానీ రౌడీల పనులతో లేదా క్రమశిక్షణ లేని చర్యలతో క్రొత్తగా వచ్చిన విద్యార్థిలో లేదా మరే ఇతర విద్యార్థిలో అయినా సరే పేదన కలిగించినా, కష్టపెట్టినా, శారీరికముగా లేదా మానసికముగా వారికి నష్టము కలిగేలా ప్రవర్తించడము కానీ చేయడము వంటివి రాగింగ్ అని భావించబడతాయి.

c) ఏ విద్యార్థిని అయినా సరే అతను ఉండే సహజ స్థితిలో ఉండనివ్వకుండా చేసి ఆ విద్యార్థి యొక్క లేదా క్రొత్తగా వచ్చిన విద్యార్థి యొక్క మానసిక లేదా శారీరిక ఆరోగ్యముల పైన చెడు ప్రభావమును కలిగించేలా సిగ్గు పడేలా లేదా భరించలేక పోయేలా లేదా అసౌకర్యముగా ఉండేలా చేయమని అడగడము వంటివి రాగింగ్ అని భావించబడతాయి.

d) పై తరగతిలో ఉన్న ఏ విద్యార్థి చేత అయినా సరే మరే ఇతర విద్యార్థి యొక్క లేక క్రొత్తగా చేరిన ఒక విద్యార్థి యొక్క విద్యకు సంబంధించిన రోజువారీ క్రియాకలాపములకు విఘాతము కలిగించేలా చేయబడిన ఏ పని అయినా సరే రాగింగ్ అని భావించబడుతుంది.

e) ఒక విద్యార్థి లేదా విద్యార్థుల సమూహమునకు చేయమని అప్పగించబడిన విద్యకు సంబంధించిన ఏ పనులను అయినా సరే పూర్తి చేయడము కొరకు మరే ఇతర విద్యార్థి యొక్క లేదా క్రొత్తగా చేరిన ఒక విద్యార్థి యొక్క సేవలను కానీ చాలా అతిగా వినియోగించుకోవడము వంటివి రాగింగ్ గా భావించబడతాయి.

f) ఏ ఇతర విద్యార్థి పైన లేదా క్రొత్తగా చేరిన ఒక విద్యార్థి పైన బలవంతముగా తమ ఖర్చులు రుద్దడము లేదా చాలా ఎక్కువగా ఖర్చు పెట్టించడము వంటివి కూడా రాగింగ్ గా భావించబడతాయి.

g) లైంగిక పరమైన హింస, స్వలింగ సంపర్కము కొరకు దాడులకు దిగడము, బట్టలు తీయించడము, అసభ్యమైన ప్రవర్తన కలిగి ఉండడము, భంగిమలు ప్రదర్శించడము,  వ్యక్తికి కానీ లేదా శరీరమునకు కానీ ఏ రకమైన నష్టము లేదా ప్రమాదము కలిగించడము వంటివి రాగింగ్ గా భావించబడతాయి;

h) ఏ ఇతర విద్యార్థికి అయినా లేదా క్రొత్తగా చేరిన విద్యార్థికి అయినా సరే చాలా చాలా అసౌకర్యము కలిగేలా మాటల ద్వారా కానీ, చేతల ద్వారా కానీ, పోస్టర్ల ద్వారా కానీ, నలుగురి మధ్యలో

అవమానించడము కానీ, ఇంకా వాటిలో అతిగా దగ్గరితనము ప్రదర్శించడము లేదా తమ స్వంతము అన్నట్లుగా ప్రవర్తించడము వంటివి రాగింగ్ గా భావించబడతాయి;

i) కావాలని కానీ లేదా తెలియకుండా కానీ ఏ ఇతర విద్యార్థి లేదా క్రొత్తగా చేరిన విద్యార్థి యొక్క మానసిక ఆరోగ్యమును మరియు తమ పై తమకు ఉన్న నమ్మకమును ప్రభావితము చేసేలా తమ యొక్క అధికారమును చూపించడము, పైశాచిక ప్రవృత్తిని ప్రదర్శించడము వంటివి రాగింగ్ గా భావించబడతాయి.